క్లుప్తంగా

క్రీడారంగ అభివృద్ధికి కృషి



క్రీడాసామగ్రిని పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత అన్నారు. మున్సిపల్ పరిధిలోని యువతకు క్రీడాసామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పావని, సరిత, మయూరి, మంజుల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి, మండల పరిధిలోని రేజింతల్‌లో పదో తరగతి విద్యార్థులకు జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ చీఫ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ అందజేసిన స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

వట్‌పల్లి(అందోల్): ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తోందని జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య అన్నారు. అందోలు–జోగిపేట మున్సిపాలిటీలో చైర్మన్, కమిషనర్ తిరుపతితో కలిసి శనివారం చీరల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు దుర్గేష్, నాయకులు ఉల్వాల వెంకటేశ్, పిట్ల లక్ష్మణ్, ఊస నాగరాజు, నాయికోటి అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి



సమావేశమైన నాయకులు, కార్యకర్తలు

జహీరాబాద్ టౌన్: కాంగ్రెస్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 11 వరకు పార్టీ నియోజకవర్గం చీఫ్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి చంద్రశేఖర్ మండలంలో పర్యటిస్తారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరామర్శ



మాట్లాడుతున్న సంగప్ప

నారాయణఖేడ్: నిజాంపేట మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన రామకృష్ణ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప శనివారం ఆస్పత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో కార్పొరేటర్ పుష్పనగేష్ సీసీ రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, కాలనీవాసులు కిష్టారెడ్డి, విఠల్, సత్యనారాయణ, అరుణ్‌సింగ్, మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం అనంతరం జ్యోతినగర్ కాలనీలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.



మురుగు పరుగు..

శేరిలింగంపల్లి నల్లగండ్ల నుంచి తెల్లాపూర్ ముఖద్వారం సమీపంలోని ప్రధాన రహదారిపై కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు పారుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగునీరు తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– రామచంద్రాపురం(పటాన్‌చెరు)



బసవేశ్వర విగ్రహం సమీపంలో...

జిల్లా కేంద్రంలోని బసవేశ్వర విగ్రహం సమీపంలో హౌసింగ్ బోర్డ్ కాలానికి చెందిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీ కావడంతో మురుగునీరంతా రోడ్డుపై పారుతుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– సంగారెడ్డి అర్బన్

విద్యుత్ బల్బుల ఏర్పాటు



విద్యుత్ బల్బులు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నారాయణఖేడ్: 'సాక్షి' దినపత్రిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీ వాసులు చేసిన ఫిర్యాదులపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఖేడ్ పట్టణంలోని మేయిన్ రోడ్డు, బైపాస్ రోడ్డు, భూమయ్యకాలనీ, వెంకట్‌రావుకాలనీ, అక్తర్‌పటేల్ కాలనీ, దత్తాత్రి కాలనీలో వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టారు. చెడిపోయిన ఎల్‌ఈడీ లైట్లను మార్చి కొత్త బల్బులు ఏర్పాటు, కార్బన్ తొలగింపు, నూతన వైరు ఏర్పాటు పనులు చేపట్టారు.

విశ్వకర్మలకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): విశ్వకర్మలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారంలో విశ్వకర్మభవనం ప్రారంభోత్సవంతో పాటు గుమ్మడిదల గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అన్నారంలో ముదిరాజ్ భవనాన్ని నిర్మిస్తామని హామీనిచ్చారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు రవీందర్‌గౌడ్, ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, నాయకులు వెంకటేశంగౌడ్, రాజేశ్, హుస్సేన్, సంజీవ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం భారతినగర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.18 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.



విశ్వకర్మల పనిముట్లతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

గ్రంథాలయం ఉన్నా.. ప్రయోజనం సున్నా..

- నిరుపయోగంగా విలువైన పుస్తకాలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాఠకులు
- వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి

ఝరాసంగం(జహీరాబాద్): పాఠకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గ్రంథాలయం నిరుపయోగంగా మారింది. మండల కేంద్రంలోని గ్రంథాలయానికి రెగ్యులర్ లైబ్రేరియన్ లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న లైబ్రేరియన్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని గ్రంథాలయానికి డిప్యూటేషన్‌పై వెళ్లి విధులు నిర్వహిస్తున్నాడు. దీంతో ఝరాసంగంలోని గ్రంథాలయాన్ని స్థానిక సిబ్బంది రెండు గంటలు మాత్రమే తెరిచి అందుబాటులో ఉంటున్నారు. ఆ తరువాత రోజంతా తాళం వేసి ఉంటోంది. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, కాంపిటీటివ్ బుక్స్, మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు అందుబాటులో ఉన్నా ఫలితం లేకుండా పోతోందని పాఠకులు వాపోతున్నారు.

డిప్యూటేషన్‌పై లైబ్రేరియన్

జిల్లా వ్యాప్తంగా 20 గ్రంథాలయాలు ఉన్నాయి. అందులో 8 మంది లైబ్రేరియన్లు, ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రంథాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మిగతా గ్రంథాలయాలకు ఇన్‌చార్జి లైబ్రేరియన్లుగా వ్యవహరిస్తున్నారు. ఝరాసంగం లైబ్రేరియన్ సంగారెడ్డి పట్టణంలోని గ్రంథాలయ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై నాలుగేండ్లుగా విధులు నిర్వహిస్తూ వారంలో ఒక రోజు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. దీంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య తగ్గింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించాలని పాఠకులు కోరుతున్నారు.



ఝరాసంగంలోని గ్రంథాలయం

అందుబాటులో ఉండాలి



ఝరాసంగంలో ఉన్న గ్రంథాలయానికి లైబ్రేరియన్ అందుబాటులో లేకపోవడంతో స్థానికులు రోజుకు రెండు గంటలు మాత్రమే గ్రంథాలయం తెరిచి ఉంచుతున్నారు. ఆ తర్వాత తాళం వేసి వెళ్లిపోతున్నారు. దీంతో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు చదువుకు దూరమవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రెగ్యూలర్ లైబ్రేరియన్‌ను నియమించాలి.

– ఇస్రాహుల్, యువకుడు, ఝరాసంగం

రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించాలి



గ్రంథాలయానికి రెగ్యులర్ లైబ్రేరియన్ లేకపోవడంతో విలువైన పుస్తకాలను చదవలేకపోతున్నాం. దీంతో అధికారులు స్పందించి రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించాలి. పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరుతున్నాం.

– ప్రశాంత్‌కుమార్, యువకుడు, ఝరాసంగం

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



గ్రామ దుకాణం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ.5లక్షల నాబార్డు సహాయంతో ఏర్పాటు చేసిన గ్రామ దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరు చేసిందన్నారు. నాబార్డు ఏజీఎం కృష్ణతేజ, రెడ్కో డీఎం మాణిక్యం చౌహాన్, ఐకేపీ ఏపీఎం టిక్యానాయక్, మాణిక్యం, రమేష్ చౌహాన్, అంజాగౌడ్, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

కొండాపూర్ (సంగారెడ్డి): మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సాయిబాబా ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర చేనేత సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మృతుడి కుటుంబీకులకు రూ.2 లక్షల ప్రమాద బీమాచెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, విజేందర్‌రెడ్డి, కొండాపూర్ మండల అధ్యక్షుడు విఠల్, సర్పంచులు, నాయకులు జైపాల్‌రెడ్డి, ఎర్రోళ్ల చిన్న పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న చింతా ప్రభాకర్

అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిపై చర్యలు

వట్‌పల్లి(అందోల్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వట్‌పల్లిలో దళితులు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఉసిరికపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అంబేడ్కర్ విగ్రహంపై మూత్ర విసర్జన చేశాడని, అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి చూసి ప్రశ్నించగా అతనిపై దుర్భాషలాడాడు. దీంతో అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సదరు వ్యక్తిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. తలారి అనిల్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



ధర్నా చేస్తున్న దళితులు

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

వట్‌పల్లి(అందోల్): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు డిప్యూటీ తహసీల్దారు మధుకర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సావిత్రి, లక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.

టీఆర్టీ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి టౌన్: టీఆర్టీ కోసం సిద్ధమవుతున్న సంగారెడ్డి, మెదక్ అభ్యర్థులు ఈ నెల 12వరకు ఉచిత శిక్షణ కోసం బీసీ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ అభివృద్ధి జిల్లా అధికారి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 08455277015 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రూ.26వేల వేతనం ఇవ్వాలి

సంగారెడ్డి టౌన్: మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో 15 రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

నారాయణఖేడ్: మండల పరిధిలోని చాప్టా(కె) పంచాయతీ పరిధికి సంబంధించిన బీరప్ప, సంజీవ్, అభిషేక్, వీర్‌గొండ, సాయినాథ్, సంగీత కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించిన సందర్భంగా వారిని సర్పంచ్ సంగమ్మసంగప్ప సన్మానించారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడాసామగ్రిని గ్రామ యువకులకు పంపిణీ చేశారు.

● వహ్వా..



జహీరాబాద్.. వశిష్ట డిగ్రీ కళాశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు నోరూరించే బిర్యానీ, జీరారైస్, పులిహోర, దోశలు, ఇడ్లీ, గారెలు, పాయసం, కట్ లైట్, పూరీలు, స్వీట్స్, లడ్డూ తదితర వంటలను సిద్ధం చేశారు. న్యాయ నిర్ణేతలైన ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మారుతిరావు, డైరెక్టర్లు అమర్‌నాథ్, సంజీవ్‌రావు, శంకర్‌రావు తదితరులు పరిశీలించారు. రుచి చూసి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు.

– జహీరాబాద్ టౌన్

సంక్షిప్త వార్తలు


◆ **నోటుబుక్స్ పంపిణీ**

సంగారెడ్డి టౌన్: పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోటుబుక్స్ పంపిణీ చేయడంతో రూ.20,000 అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనపల్వాది గ్రామ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభించారు. అనంతరం పట్నం రవితేజ మాట్లాడుతూ పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా ఘనపల్వాది గ్రామ పాఠశాలకు రూ.10లక్షలను పాఠశాల అభివృద్ధికి అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో పీఎంకే యువసేన నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్ బలోపేతానికి కృషి**

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా కూతురు త్రిష అన్నారు. మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మెనిఫెస్టో హామీలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, గోపులారం ఎంపీటీసీ పాండు, బుదేరా మాజీ ఎంపీటీసీ మనోహర్, ఖమ్మంపల్లి సర్పంచ్ ఎండీ జాస్మిన్, ఎంపీటీసీ శివలీల, పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌కుమార్, నాయకులు ఖమ్మంపల్లి సంగమేశ్వర్ పాల్గొన్నారు.

◆ **విరాళం అందజేత**



పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని బచ్చుగూడ గ్రామంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ శనివారం రూ.లక్ష విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు భుజంగారెడ్డి, నారాయణ, లింగమయ్య, నాగరాజు, భానుప్రసాద్, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, సాయి పాల్గొన్నారు.

◆ **బహిరంగసభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

న్యాల్‌కల్(జహీరాబాద్): పట్టణంలో మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన బహిరంగసభకు మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు నర్సింహారెడ్డి, రత్నం, రవికుమార్, చంద్రప్ప తదితరుల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

◆ **హెల్త్ ట్రస్టును ఏర్పాటు చేయండి**

సంగారెడ్డి టౌన్: హెల్త్ ట్రస్టును ఏర్పాటు చేసి కార్పొరేట్ ఆస్పత్రుల్లో పైసా ఖర్చు లేకుండా విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యం అందించేందుకు ఉత్తర్వులు జారీచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి అన్నారు. ఆస్పత్రులు ఇస్తున్న బిల్లులకు, మెడికల్ బోర్డు మంజూరు చేస్తున్న డబ్బులకు పొంతన లేకుండా పోతోందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

◆ **మార్కెట్ చైర్మన్‌గా పల్లె సంజీవయ్య**

వట్‌పల్లి(అందోల్): జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉండడంతో నూతన మార్కెట్ చైర్మన్‌గా పుల్కల్ మండలంలోని గొంగుళూరు గ్రామానికి చెందిన పల్లె సంజీవయ్య, వైస్ చైర్మన్‌గా విక్రమ్‌గౌడ్, డైరెక్టర్లుగా నాగులపల్లి శ్రీహరి, శేరి మాణిక్‌రెడ్డి, కప్పాడి శ్రీనివాస్, కుసదొడ్డి శ్రీనివాస్, నేనవాత్ చాంప్లానాయక్, అశోక్, పెండ్యాల రాములు, చాకలి వేణుగోపాల్, కలాలి కాళీదాస్‌గౌడ్, శేక్ తాజోద్దీన్, సంతోషిణి, ఉడెంకాడి పద్మను నియమించారు. చైర్మన్‌గా బాధ్యతలను చేపట్టిన అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్‌కుమార్, సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లిఖార్జున్, బీఆర్ఎస్ పుల్కల్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు చాపల వెంకటేశం, వ్యాపారులు పిర్లమర్ల నాగరాజు, ఆంజనేయులు, దాకూరు మాజీ సర్పంచ్ శంకరయ్య పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

సదాశివపేట(సంగారెడ్డి): ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాలిపటేల్‌ప్రభు నియమితులయ్యారు. ఆయన పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్‌గా ఉన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో ట్రస్మా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి మదుసూదన్, జిల్లా చైర్మన్ పూసల లింగాగౌడ్, గౌరవ అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.

◆ **ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి**



వట్‌పల్లి(అందోల్): ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె శనివారంతో 13 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ధర్నాల్లో ఆశాలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

◆ **జిన్నారంలో..**

జిన్నారం(పటాన్‌చెరు): ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాకార్యవర్గ సభ్యుడు రాజయ్య డిమాండ్ చేశారు. శనివారం జిన్నారంలో ఆశావర్కర్‌లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు.

◆ **24 గంటల నిరాహార దీక్ష ప్రారంభం**

సంగారెడ్డి టౌన్: ఆశావర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 24 గంటల నిరాహార దీక్షను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, నాయకులు బాబురావు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

◆ **ఆశావర్కర్లను అడ్డుకున్న పోలీసులు**

జహీరాబాద్ టౌన్: మంత్రి హరీశ్‌రావును కలిసేందుకు వెళ్తున్న ఆశావర్కర్లను పోలీసులు శనివారం అడ్డుకున్నారు. మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్ పట్టణానికి వస్తున్న విషయం తెలుసుకుని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసేందుకు ఆశావర్కర్లు ర్యాలీగా బయలుదేరగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. జహీరాబాద్ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ ఆశావర్కర్లను సముదాయించి అక్కడి నుంచి పంపించారు.